నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శుక్రవారం 30 జూన్ 2023



సుంకిరెడ్డి రాకతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలలో కొత్త జోష్

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సోమవారం ఢిల్లీలో పార్టీ అధినేత రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో కల్వకుర్తి నియోజకవర్గ పార్టీ నాయకులు కార్యకర్తలు కొత్త జోష్ కనిపిస్తుంది. సుంకి రెడ్డి కాంగ్రెస్‌లో చేరికను నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు స్వాగతిస్తున్నారు. నియోజ వర్గంలో గత ఎనిమిది నెలలుగా ఐక్యత ఫౌండేషన్ పేరుతో సామాజిక సేవ కార్యక్రమాలతో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎంతగానో కృషి చేశారు.నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలు చూరగొనడంతో ఆయనను పార్టీ అధిష్టానం కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకున్నది అనే అభిప్రాయం వ్యక్తమౌతుంది. మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి వంశీ చందు రెడ్డి నియోజకవర్గం నాయకులతో మాట్లాడినట్టుగా ఉండడం వల్ల పార్టీ క్యాడర్ పూర్తిగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వైపు వెళ్లే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది.



వినబడదు... కనబడదు ?

- పోన్ కలువదు... కలిసినా ఎత్తరు
- వాట్సప్ చూడరు...
  పోన్ మెస్సేజ్‌కు స్పందన కరువు
- సమస్యలు చెప్పినా బేఖాతర్
- వార్తలు వచ్చినా... పట్టని పాలకులు



కంటితో చూడరు... చెవితో వినరు...నోటితో మాట్లాడరు అన్నట్లుగా ఉంది మన అధికార పార్టీ నాయకుల పరిస్థితి.కనీసం పేపరులో వచ్చిన సమస్యలపై స్పందింరు. సోషల్‌మీడియాలో వచ్చిన మేసేజ్‌లనైనా చూడరు. సామాన్యులు పోన్ చేసినా.. స్పందిస్తామని గొప్పలు చెబుతున్న పాలకులు నేడు పారదర్శకత కోల్పోయారని పలు పార్టీలు ప్రజా సంఘం నాయకులు కొరారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో నాయకులు వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే సామాన్యులను గాలికి వదిలేసినట్లుగా ఉంది. అధికార పార్టీ నాయకులే కాదు... ప్రతి పక్ష పార్టీలకు చెందిన వారికి సైతం ఈ జాడ్యం పట్టుకున్నది. పత్రికల్లో తాటికాయంత లావు అక్షరాలతో ప్రజాసమస్యలపై కథనాలు వస్తే...కనీసం స్పందించడంలేదు. వాస్తవాలను రాసిన పత్రికలపై అక్కసు వెల్లగక్కుతారు. అచ్చంపేట ఎమ్మెల్యే పత్రికల పట్ల వ్యవహరిస్తున్న తీరు మనకు ఆశ్చర్యం కలుగుతోంది. నిత్యం ఉమ్మడి జిల్లాలో అనేక సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి.స్థానిక సమస్యలను పూర్తి సమాచారంతో వచ్చిన సమస్య పట్ల కనీసం స్పందించడం లేదు. సమస్యల పరిష్కారం కోసం ఏమాత్రం చర్యలు తీసుకోరు. వాట్సప్‌లో సమాచారం పెట్టినా రోజుల తరబడి ఓపెన్ చేయరు. స్టేటస్,పెట్టినా..చూడరు. పోన్ మేసేజ్ సైతం చూసినా... స్పందించడం లేదు. పేపరులో వచ్చిన వార్తల పట్ల మనం కంగారు పడాల్సిన అవసరం లేదని కింది స్థాయి సిబ్బందికి, నాయకులకు చెబుతున్నారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో మనకు అర్థం అవుతోంది. గ్రామాలల్లో జరుగుతున్న అభివృద్ధితో పలు సమస్యలను నాయకుల దృష్టికి తీసుకరావడానికి చేస్తున్న ప్రయత్నం ఫలించడం లేదు.

ప్రతిపక్ష పార్టీలది అదే పరిస్థితి

అధికార బిఆర్ఎస్ నాయకులే కాదు.. ప్రతి పక్ష పార్టీలకు చెందిన నాయకులు సైతం స్పందించడం లేదు. తమకు పార్టీ టికెట్ల మీద ఉన్న దృష్టి సమస్యల పట్ల ఉండటం లేదు. అనేక సమస్యలు ఉన్న నామ మాత్రంగానే ఉద్యమిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ ,జనసేన పార్టీలు పార్టీ అదిష్టానంను ప్రసన్నం చేసుకోవడం కోసం ప్రయత్నం తప్ప సమస్యల పట్ల ఉండటం లేదు. ఇక సీపీఐ(ఎం),సీపీఐ వామపక్షాలు మాత్రం ప్రజా సమస్యలే ఎజెండాగా పనిచేస్తున్నాయి. స్వతంత్ర అభ్యర్థులు, ట్రస్టుల ద్వారా కొందరు కృషి చేస్తున్నారు. తమ సొంత డబ్బులు ఖర్చు చేసి మౌళిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. జిల్లాలో ఐక్యతా పొండేషన్, ఉప్పల చారీటబుల్ ట్రస్టులు కొంత మేరకు ప్రజాసమ్యల కోసం కృషి చేస్తూ... పోన్లకు స్పందిస్తున్నారు.



జులై 3న కలెక్టరేట్ ముందు ధర్నా

- తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకుల పిలుపు

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు పింఛన్లు ఇవ్వాలనిజులై మూడున కలెక్టరేట్ ముట్టడిస్తామనితెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదికక నాయ కులు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాల యంలో సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ప్రజాసంఘాల పోరాట వేదిక నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్,జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన ,కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మీసాల కుర్మయ్య, మహిళసంఘం జిల్లా కార్యదర్శి వి పద్మ లు మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి 25 వరకు 70 గ్రామాల్లో సర్వే నిర్వహించామన్నారు. 10 మండల కార్యాలయల ముందు ధర్నాలు చేశామని గుర్తుచేశారు. పేదలందరికీ డబుల్ బెదురూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గృహలక్ష్మి క్రిందా రాష్ట్రా ప్రభుత్వాం 5 లక్షలు కేంద్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఇవ్వాలిని కొరారు. రాష్ట్రం ఏర్పడి 9 యేండ్లు గడిచిన కొత్తరేషన్ కార్డులు ఇవ్వలేదని మండిపడ్డారు. 57 యేండ్లు నిద్దిన ప్రతి ఒక్కరికి ఆసరా పెంచన్స్ మంజూరు చేయాలన్నారు. జిల్లావ్యప్రంగా ప్రజాల సమస్యలు పరిష్కరించాలని జులై 3 న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు రాజ్ కుమార్ ,ఆదివిష్ణు ,భానుచందర్,భారత్ ,ప్రతాప్, సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

ఐక్యత ఫౌండేషన్ నుండి జాతీయ కాంగ్రెస్ పార్టీలోకి

- నేడు కల్వకుర్తి పట్టణంలో భారీ ర్యాలీ
- కల్వకుర్తిలో మారుతున్న రాజకీయ సమీకరణలు



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మొన్నటి వరకు ఐక్యత పౌండేషన్ ద్వారా విస్తృతంగా ప్రజాసేవ అందించిన చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మూడు రోజుల క్రితం ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్టానంతో కలిశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అయినప్పటికీ ఐక్యత ఫౌండేషన్ తో పాటు ఇకనుంచి ప్రత్యక్ష రాజకీయాలకి రావడానికి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్ అభ్యర్థి ఎవరనేదానిపై తీవ్ర ఉత్కంఠ ఉండేది. ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడంతో కాంగ్రెస్ పార్టీలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి క్రియాశీల రాజకీయాలకు మార్గం సుగుమం అయింది. శుక్రవారం ఐక్యత ఫౌండేషన్ తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులతో కల్వకుర్తి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. భారీ ర్యాలీ ద్వారా తాను కాంగ్రెస్ పార్టీ సభ్యుడనేనని వచ్చే ఎన్నికల్లో శాసనసభకు పోటీ చేయనున్నట్టు సంకేతాలు ఇవ్వనున్నారు. ఢిల్లీ అధిష్టానం కాంగ్రెస్ నుండి పోటీ చేయడానికి మెరికల లాంటి నాయకులను ఎంపిక చేస్తున్నారని చెప్పడానికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నిదర్శనం. కల్వకుర్తి నియోజకవర్గంలో మొన్నటి వరకు ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అభాగ్యులకు అప్పన్న హస్తం అందించారు. విగత జీవులకు చేయూత ఇచ్చారు. గూడు నీడ లేని దళితులు ఎస్టీలకు సొంత ఇల్లు నిర్మాణం చేసి ఆదుకున్నారు. మౌలిక వసతులు లేని ప్రభుత్వ బడులకు సొంత నిధుల చేత టాయిలెట్స్ మినరల్ వాటర్ సౌకర్యం కల్పించారు. విద్యుత్ సౌకర్యం సైతం ఏర్పాటు చేశారు. గ్రామాలలో రోడ్లు డ్రైనేజీలను నిర్మించి అభివృద్ధికి దోహదపడ్డారు. నిరుద్యోగులకు ఉచిత శిక్షణ బూట్లు బట్టలను అందించి ఆదుకున్నారు. మహిళలకు నైపుణ్యత పై శిక్షణ ఇప్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్ ఏర్పాటు చేసి ఎంతో మంది ప్రాణాలను కాపాడారు. 8 నెలల క్రితం అమెరికా నుండి వచ్చిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి రాజకీయాలను ప్రక్షాళన చేయాలన్న ఉద్దేశంతోనే ఇక్కడికి వచ్చానని చెబుతున్నారు. పరిమితమైన సేవలు కాకుండా విస్తృతమైన అభివృద్ధి చేయడానికి రాజకీయాలను ఎంచుకున్నారని ఆయన నిక్కచ్చిగా చెబుతున్నారు. నిరంతరం కల్వకుర్తి నియోజకవర్గం ప్రజల కోసమే పని చేస్తానని ఆయన హామీ ఇస్తున్నారు. నేడు కల్వకుర్తి పట్టణంలో జరిగే భారీ ర్యాలీతో ఆయన రాజకీయ జీవితం ప్రారంభం కానుంది.

స్కూల్ స్వీపర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే స్వీపర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని టీఎస్టీయూ జిల్లా అధ్యక్షులు విజయకుమార్ డిమాండ్ చేశారు. గురువారం టీటీడీ కళ్యాణం పథకం ముందు స్కూల్ స్వీపర్లు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 4వ రోజు కొనసాగినాయి. వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని వెంటనే ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని డిమాండ్ చేశారు. చేస్తూ కనీస వేతనం 27 వేల రూపాయలు ఇవ్వాలని పెరిగిన ధరలు కనుగొనముగా స్కూల్ స్వీపర్ల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. గురువారం స్కూల్ స్లిప్పర్లు రిలే నిరాహార దీక్ష దగ్గర రోడ్ల వెంట పోయే ప్రజలు ఉద్యోగులు ఆటో డ్రైవర్లు ప్రజల దగ్గర భిక్షాటన చేశారు. స్కూల్ స్లీపర్ల వేతనాలు లేక కుటుంబాలు గడవక పస్తులు ఉండే పరిస్థితి వస్తుందని వారు ఆరోపించారు తెలంగాణ రాష్ట్రంలో కూడా స్కూలు స్వీపర్ల బతుకులు రోడ్ల మీద పడి అడుక్కునే పరిస్థితి వచ్చిందని వారు విమర్శించారు ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి స్కూల్ స్వీపర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని వారు హెచ్చరించారు తెలంగాణ రాష్ట్రంలో స్కూల్ స్వీపర్లకి కనీస వేతనాలు ఇవ్వకుండా పబ్బం గడుపుతున్న సంబంధిత మంత్రులు వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ స్విపర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఘటన, వనపర్తి జిల్లా కార్యదర్శి బాలగౌడ్ మహబూబ్నగర్ జిల్లా నాయకులు చంద్రాయుడు, వెంకటయ్య, మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి బాల నాగయ్య నాగర్ కర్నూల్ యాదగిరి గౌడ్ ,జిల్లా అధ్యక్షులు నరసింహ ,పాండు, బీసన్న ,శోభారాణి ,బాలమ్మ ,జయమ్మ ,అలివేల, శాంతన్న ,శ్రీనివాసులు ,మధుర, ఆనంద్, బాలయ్య, శ్రీనివాసరావుపేట, బుజ్జమ్మ ఈశ్వరయ్య, ఆంజనేయులు ,నారాయణపేట, ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు.

ఉద్యమ పాటకు విరామం

- ప్రముఖ గాయకుడు
  తెలంగాణ ఉద్యమకారుడు
  సాయి చందు కన్నుమూత
- దిగ్భ్రాంతికి గురైన పాలమూరు
- పలువురు ఎమ్మెల్యేలు,
  ఎమ్మెల్సీల, ఎంపీల నివాళులు



నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఆయన పాట ఒక తూట. నోటి మాట ఒక ఫిరంగి. అతను వేదిక ఎక్కితే చాలు కరతాళ ధ్వనులు పాట పాడితే ఈలలు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్రం కోసం ఉర్రూతలూగించిన సాయిచంద్ ఇకలేరు. వనపర్తి జిల్లా అమరచింతలో పుట్టి పెరిగిన సాయి చందు. బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడన్న నిజాన్ని జిల్లా ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు.విద్యార్థి దశ నుండే వామపక్ష భావ జాలంతో ఎదిగిన సాయి చందు అకాల మృతి ఉమ్మడి పాలమూరు జిల్లాకు తీరని లోటు.

ప్రముఖ గాయకుడు : తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయి చంద్ గుండె పోటుతో మృతిచెందారు..సాయి చంద్(39) నిన్న సాయంత్రం కుటుంబసభ్యులతో కలిసి బిజినపల్లి మండలం కారుకొండలోని తన ఫామ్ హౌస్‌కి వెళ్లారు. సాయిచంద్.. అయితే, తన ఫామ్ హౌస్ లో అర్ధరాత్రి అస్వస్థతకు గురైయ్యాడు. ఆయనను.. వెంటనే చికిత్స కోసం నాగర్ కర్నూల్‌లోని గాయత్రి ఆస్పత్రికి కుటుంబసభ్యులు తరలించారు. గుండెపోటుతో గాయత్రి ఆస్పత్రిలోనే తుదిశ్వాస విడిచినట్టు తెలుస్తోంది.. అయితే, సాయిచంద్ భార్య రజని కోరిక మేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు.. కానీ, సాయిచంద్ అప్పటికే మృతిచెందినట్టు గచ్చి బౌలిలోని కేర్ ఆస్పత్రి వైద్యులు నిర్ధారించారు. సీఎం కేసీఆర్ ఎక్కడ సభ నిర్వహించినా.. అక్కడ సాయి చంద్ మాటల తూటాలు పేలాల్సిందే.. ఆయన నోట పాట పాడాల్సిందే అనేలా కీలకంగా మారి పోయారు.. ముఖ్యంగా రాతి గుండెల్లో కొలు వైన శివుడా.. రక్త బంధం విలువ నీకు తెలి యదురా.. అంటూ తెలంగాణ అమర వీరులపై సాయిచంద్ పాడిన పాట.. ఎన్నో హృదయాలను కదిలిచింది..

ఉమ్మడి పాలమూరు జిల్లాలో తెలంగాణ ఉద్యమాన్ని నిలబెట్టిన సాయి చందు అకాల మృతి తో యావత్ జిల్లా గొల్లుమంది. ఈ జిల్లాతో ఆయనకు అనేక రకాలుగా అనుబంధం ఉంది. మొదట వామపక్ష భావజాలంతో ఆయన అనేక సమస్యల పట్ల ఉద్యమాలలో ఉన్నారు. వనపర్తి నాగర్ కర్నూల్ గద్వాల ,నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఏ కార్యక్రమం జరిగిన ఆయన పాట పాడనిదే సభ విజయవంతం కాదు. బహిరంగ సభలో ప్రధాన నాయకులు వచ్చేవరకు పాట పాడవేగాక వేదిక మీదికి ఆహ్వానించే వరకు ఇతను కీలక పాత్ర పోషించేవారు. వెనుకబడిన పాలమూరు జిల్లాలో పుట్టి తెలంగాణ ఉద్యమానికి కీలక పాత్ర పోషించిన సాయి చందు మరణం జిల్లా ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆయన మృతి పట్ల ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు ప్రముఖ రాజకీయ నాయకులు ఘనంగా సంతాపం తెలియజేస్తున్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్





- మంత్రి శ్రీనివాస్ గౌడ్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం నాడు స్థానిక కొత్త గంజి సమీపంలో ఉన్న ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన తర్వాత ముస్లిం సోదరులకు మంత్రి శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ... బక్రీద్ త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుందని, మనకు కలిగిన ప్రయోజనాలను జనులందరికీ సమానంగా అందించినపుడే సార్థకత చేకూ రుతుందనే సందేశాన్ని ఈ పండుగ ఇస్తుందని మంత్రి తెలిపారు. బక్రీద్ భక్తి, త్యాగం, కరుణ, విశ్వాసం అనే గొప్ప గుణాలను ప్రజల్లో పెంపొంది స్తుందన్నారు. అల్లా దయ ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా సుఖ శాంతులతో వర్ధిల్లాలని మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత పండుగలన్నీ సుఖసంతోషాలతో జరుపు కుంటున్నారని మంత్రి తెలిపారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు మహబూబ్ నగర్ లో పండుగలప్పుడు స్నానం చేసేందుకు నీళ్లు కూడా లభించే పరిస్థితి ఉండేది కాదని... రాష్ట్రం సిద్ధించిన తర్వాత ఆ సమస్యలన్నీ తీరాయన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ మరింత అభివృద్ధి సాధించాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాంక్షించారు. కార్యక్రమంలోఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, వైస్ చైర్మన్ గణేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రహమాన్, వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, ఎస్పీ కె నరసింహ, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, డీఎస్పీ మహేష్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

మిడ్జిల్ : మండల కేంద్రంతోపాటు వాడియాల బోయినపల్లి రాణి పేట దోనూరు అంచనాపల్లి కొత్తపల్లి వల్లపురం పల్లి గ్రామాలలో భక్తిశ్రద్ధలతోటి బక్రీద్ పండుగ ముస్లింలు జరుపు కున్నారు. మజీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపు కున్నారు. మండల కేంద్రంలో ముస్లిం మైనార్టీలకు పిసి కార్యదర్శి అనిరుద్ రెడ్డి పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు మహ్మద్ గౌస్, జాంగిర్, ఉస్మాన్ జహీర్ రజాక్ సత్తార్ బాబా సల్మాన్ మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్వేగం ఊపిరి ఆగింది'

నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఓ సాయీ ! మరణం నిన్ను కబళించిందా
అత్యంత ప్రీతి పాత్రుడవేమో
అర్ధంతరంగా ఆగిన నీ గుండె
ఎందరెందరి గుండెల్ని పిండేస్తుందో
మారుమూల తెలంగాణ ఆణిముత్యం
నలుదెసలా ప్రజ్వరిల్లే నీ గళం
మూగబోయి రోదించె
సమస్త తెలంగాణం
స్వరాలకే ప్రాణం పోసే
నీ గళ సంరంభం
లక్షల జనాల్ని కట్టి పడేసే
భావ ప్రకంపనం
సిద్ధాంతాలు ఉద్యమాలకు
జీవగర్రైతే
నీ ఉద్వేగంలోని ఉధృతి -
జన సామాన్యాన్ని మేల్కొలిపింది
అందరికీ అందని
సుదీర్ఘ ఉపన్యాసాల సారాంశం
నీ గళంలో సారవంతమై ఉబికింది
ఏ తత్వవేత్త శోధించని
అంతరంగ ఆవిష్కరణం
నీ మదిలో పెల్లుబికే స్వచ్ఛత
నిజాల్ని నిగ్గు దేల్చే నీ అవలోకనం
ఒలిచిన అరటి పండు ఆస్వాదనం
ఓ ధీశాలీ! విధివక్రించిన అత్యల్ప జీవితం
అందుకోగలగిన శిఖరాలెన్నెన్నో
నీ 'జీవనాడి' నీ బిడ్డల్లో
కొలువై నిన్ను దీవిస్తుంది
శివుడి ముందు నీ స్వరం -
దిక్కులు పిక్కటిల్లేలా
శంఖారావమై మోగుతుంది !
(గాయకులు సాయి చంద్
అకాల మృతికి నివాళి)
.. కే. లక్ష్మణ్ గౌడ్ లుంబిని
మహబూబ్ నగర్ 9704930509



సాయిచందుకు ఘన నివాళ్లు





నవ తెలంగాణ - మహబూబ్ నగర్

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, కవి, ప్రముఖ గాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు సాయిచంద్ మృతిపై రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో సాయిచంద్ పోషించిన పాత్ర మర్చిపోలేనిదని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని, మనకు జరిగిన దోపిడిని ప్రజలకు వివరించడంలో సాయి చంద్ కీలక పాత్ర వహించా డన్నారు. తెలంగాణ కోసం జరిగిన పోరాటంలో ఎక్కడ ఏ కార్యక్రమం జరిగినా తన గొంతుకతో ఉద్యమ ఆకాంక్షను ప్రజాక్షేత్రానికి తెలియజెప్పిన గొప్ప ఉద్యమకారుడని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి చేరవేయడంలోనూ తన పాట ద్వారా ముఖ్య భూమిక పోషించాడన్నారు.

బాలానగర్ : రంగారెడ్డి జిల్లా గుర్రంగూడలోని సాయి చంద్ నివాసానికి వెళ్లిన జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గురువారం ఆయన పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.రాతి గుండెలను సైతం కరిగించిన కళాకారుడు సాయిచంద్‌లని కొనియాడారు.



మిడ్జిల్ : తెలంగాణ మళ్లీ దశ ఉదమంలో ప్రజా గాయకుడు సాయి చందు మరణం తెలంగాణ రాష్ట్రానికి తీరనిలోటని జడ్పీటీసీశశిరేఖ బాలు ,ఎంపీపీ సుదర్శన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై గిడ్డంగుల చైర్మన్ గాయకుడు సాయిచంద్ హఠాన్మరణం కేంద్రంతో సాయి చంద్ చిత్రపటానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బాలయ్య శ్యామ్ సుందర్ రెడ్డి వెంకట శివప్రసాద్ నారాయణరెడ్డి గోపాల్ రెడ్డి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సురేష్ మాదిగ, దానియేలు, గంజి శేఖర్ ,బంగారు ,వెంకటయ్య ,జగన్ గౌడ్ ,సుకుమారు, ప్రేమ్ కుమార్, కృష్ణ నాయక్ ,నవీన్ ఆచరి ఆంజనేయులు ,మంగలి నరసింహ, రవీందర్, గోపాలు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ కళాకారుడు తెలంగాణ ఉద్యమ నాయకుడు సాయి చందు మరణం ఊహించలేని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. మండలకేంద్రంలో సాయి చందుకు ఘన నివాళ్లు అందించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జడ్చర్ల : రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, కళాకారుడు నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు సాయిచందు మరణం యావత్ తెలంగాణ జాతికే తీరని లోటు అని అశ్రు నయనాల మధ్య ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం గుండె పోటుతో మరణించిన సాయిచంద్ నివాసం వద్ద ఆయన పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ దొరిపల్లి లక్ష్మీ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



పలు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణంకు ప్రొసీడింగ్స్ కాపీలను అందజేత

- ఎమ్మెల్యే వి ఎం అబ్రహాం...

నవతెలంగాణ - అయిజ

అయిజ పట్టణంలో పలు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కొరకు కేటాయించిన నిధుల ప్రొసీడింగ్స్ కాపీలు ఎమ్మెల్యే వి ఎం అబ్రహాం.. గురువారం పలు కుల సంఘాల నాయకులకు అందజేశారు. బుడగ జంగాల వారి కమ్యూనిటీ హాల్ కొరకు, ఆర్యవైశ్య సంఘం వారి కమ్యూనిటీ హాల్ , మున్నూరు కాపు వారి కమ్యూనిటీ హాల్,బీసీ వీరభద్రప్ప స్వామి గుడిల కొరకు రూ. 10 లక్షలు ,ఉప్పల్ దొడ్డి పేటలోని శివాలయంకు ప్రకటించామని తెలిపానెరు. అదేవిధంగా ప్రహరీగోడ నిర్మాణం కొరకు 5 లక్షలు రూపాయిలు మంజూరు చేయించి కుల సంఘాల వారికి ప్రొసీడింగ్స్ కాపీలను అందజేశారు. అంతకు ముందు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్. సాయి చందు గారి మరణం పట్ల ఐదు నిమిషాలు మౌనం పాటిస్తూ వారికి నివాళులు అర్పించారు..అలంపూర్ శాసన సభ్యులు డాక్టర్.వి.యం.అబ్రహం కులం, మతం, వర్గం, ప్రాంతం తేడా లేకుండా నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కొరకు అనేకమైన పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ప్రజల లబ్ది పొందే విధంగా కృషి చేయడం జరుగుతుంది. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజల లబ్ధి పొందే విధంగా కృషి చేయడం జరుగుతుంది అదే విధంగా దాన్ని కులాలను గౌరవిస్తూ వారికి పూర్వ వైభోగం వచ్చే విధంగా ప్రతి ఒక్కరు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా అహర్నిశలు ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా సీఎం కేసీఆర్ తో ప్రత్యేకంగా నిధులు కేటాయించుకొని ప్రతి గ్రామంలోని పేద ప్రజలు వివాహ శుభ కార్యాలు జరుపుకోవడానికి కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ లోను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతుబంధు, రైతు భీమా, 24 గంటల కరెంట్, ఇంటింటికి మంచినీళ్లు వంటి పథకాలు అమలు చేసి పార్టీలకతీతంగా ప్రజలకు సమానంగా ప్రతి సంక్షేమ పథకాలను అందించిన నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు , బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు అజయ్, సేవాదళం నాయకులు, వివిధ సంఘాల నాయకులు ,తదితరులు పాల్గొన్నారు..



గ్రూప్-4 అభ్యర్థులకు ప్రత్యేక బస్సులు : డిపో మేనేజర్

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రం నుంచి డిపో పరిధిలోని కేంద్రాలకు డిపో నుండి గ్రూప్- 4 పరీక్షకు ప్రత్యేక బస్సులు నడుపుతామని డిపో మేనేజర్ జి పరమేశ్వరి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వనపర్తి జిల్లా పరిధి లోని ప్రభుత్వం జులై 1న శనివారం నిర్వహించే గ్రూప్- 4 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సౌక ర్యార్థం వనపర్తి బస్టాండ్ నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతామని తెలిపారు. వనపర్తి, కొత్తకోట, ఆత్మకూర్ రూట్లో ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సు నడిపిస్తా మన్నారు. వనపర్తి, పెబ్బేర్, గద్వాల్ కు ప్రతి 20 నిమిషాలకు ఒక బస్సు వేస్తామ న్నారు. ఘణపురం, మహబూబ్ నగర్ కు ప్రతి 20 నిమిషాలకు ఒక బస్సు ఉంటుందని తెలిపారు. బస్సుల వివరాలు అభ్యర్థులకు తెలియజేయడం కోసం బస్టాండులో ప్రత్యేక సిబ్బం దితో పాటు హెల్ప్ డెస్క్ కౌంటర్ ను ఏర్పా టు చేశామన్నారు. అభ్య ర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డిపో మేనేజర్ జి పరమేశ్వరి తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి పరీక్ష సమయం వరకు, పరీక్ష ముగి సిన అనంతరం గమ్యస్థానాలు చేరేవరకు బస్సులు నడిపిస్తారని తెలిపారు. అభ్యర్థుల రద్దీని బట్టి అదనంగా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. కావున గ్రూప్- 4 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు కొత్తకోట ఆత్మకూర్ పెబ్బేర్ గద్వాల ఘణపురం మహబూబ్ నగర్ రోడ్లలో నడుపుతున్న ఆర్టీసీ ప్రత్యేక బస్సులను సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

మానవత్వాన్ని చాటుకున్న సలీం



రేవల్లి : బక్రీద్ పండుగ సందర్భంగా నాగపూర్ గ్రామంలో ప్రైమరీ స్కూల్ గ్రౌండ్ లో, అనాధలైన నలభై యాభై సంవత్సరాలు గల పద్దెనిమిది మంది ముసలి వాళ్లు ఉచితంగా భోజనం పెట్టించుకుంటున్న వాళ్ల కోసం, గురువారం రోజున ఎండి. ముస్తఫా మరియు సోదరుడు సలీం కలిసి, ఐదు కేజీల చికెన్, ముప్పై గుడ్ల తో పాటు, చల్లగా తాగడానికి మజా కూల్ డ్రింక్స్ అందిస్తూ మహిబలి కుటుంబంతో కలిసి భోజనం కార్యక్రమాన్ని చేపట్టారు. కొంతమంది అధికారులు, రాజకీయ నాయకులు, నాగపూర్ గ్రామస్తులు చిట్టి రాజుల శేఖర్ కలిపి ముస్తఫా, సలీం కుటుంబాన్ని అభినందించారు. ఆకలి బాధ తెలిసిన వారే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటారని, ఇలాంటి వారు రాజకీయాల్లోకి వస్తే బాగుంటుందని పలువురు కోరారు.

భక్తి శ్రద్ధలతో బక్రీద్





ఆత్మకూరు : ఆత్మకూరు అమరచింత పట్టణాలలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఆయా పట్టణాల్లో ఈద్గా దగ్గరికి చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, ప్రముఖులు సందర్శించి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మకూరు పట్టణంలో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ మున్సిపల్ వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి ,కౌన్సిలర్ రామకృష్ణ ,మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రియాజ్ అలీ, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు మహమూద్ పాష, మైనార్టీ నాయకులు ,కాంగ్రెస్ నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్ ,రహమతుల్లా , న్యాయవాది డి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల కేంద్రంతో పాటు కల్వరాళ్ల, గోవర్ధనగిరి, తూముకుంట, పలుగ్రామాలలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను జరుపుకున్నారు ఆ గ్రామాలలో ప్రత్యేక ప్రార్థనలు చేసి పండుగను ఘనంగా జరుపుకున్నారు కార్యక్రమంలో కల్వరాల గ్రామ మసీద్ అధ్యక్షులు ఎండి సర్దార్ ముస్లిం సోదరులు ఖాజా, అమీర్, సమీర్ రజాక్, మౌలాలి షరీఫ్,యూసఫ్ తదితరులు పాల్గొన్నారు

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం బాల్యానాయక్



పానగల్ : పోడు భూములకు పట్టా లు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం బాల్యానాయక్ డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ గిరిజనసంఘం ఆధ్వర్యంలో పానగల్ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోడుభూముల రైతులకు 30 నుంచి పట్టాలిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రకా రం ప్రతి దరఖాస్తు పెట్టిన పోడు భూముల రైతులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. శుక్రవారం నుంచి జరుగుతున్న పోడు భూముల పట్టాల కార్యక్రమాన్ని దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతు మండలకేంద్రంలో జరిగే కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమాల్లో దరఖాస్తులు దారులు పాల్గొని పట్టాలి ఇచ్చేవరకు కార్యక్రమానికి కొనసాగించాలని పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లాలో అన్ని మండల కేంద్రంలో పోడు భూముల రైతులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ దేవ్ సింగ్ అన్నారం తండా గ్రామ సర్పంచ్ రంగనాయక్ గిరిజన సంఘం నాయకులు కిషన్ నాయక్ , రిక్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయానికి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి వస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ఒక ప్రకటనలు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఉదయం 11 గంటలకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పంపిణీ చేస్తారని ఆయన పేర్కొన్నారు. కావున ఆత్మకూరు మున్సిపాలిటీ, మరియు మండల ప్రజాప్రతినిధులు ,బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు హాజరు కావాలని పేర్కొన్నారు.

జాతీయ స్థాయిలో రాణించాలి

- ఖో ఖో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి విలియం

నవతెలంగాణ - కొత్తకోట

జాతీయస్థాయిలో ఖో ఖో పోటీల్లో రాణించాలని ఖో ఖో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి విలియం అన్నారు. గురువారం ఖో-ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి విలియం ఆదేశాల మేరకు, జూన్ 30 అంతర్జాతీయ, జాతీయ ఖో ఖో దినో త్సవాన్ని పురస్కరించుకొని కొత్తకోట లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులకు ఖో ఖో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్నగర్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్య దర్శి విలియం, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలరాజ్ గౌడ్, ఉపాధ్యక్షులు శ్రీనివా సులు పాల్గొన్నారు. ఈ పోటీలలో పాఠశాల విద్యార్థులు 8 జట్లుగా విడిపో యి పాల్గొన్నారు. ఈ పోటీలలో సంతోష అండ్ టీం ప్రథమ స్థానంలో నిలవగా శ్రావణి టీం ద్వితీయ స్థానంలో నిలిచింది ఉత్తమ క్రీడాకారిణిగా సంతోషను ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఖో ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో మన జిల్లా జట్టు మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలలో పాల్గొన్నారు. మీరు కూడా మంచిగా సాధన చేసి వనపర్తి జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఖో ఖో అభివృద్ధి కొరకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఖోఖో అసోసియేషన్ సభ్యులు మన్నెం యాదవ్, అనిల్ కుమార్, షబ్బీర్, లక్ష్మణ్, స్థానిక పాఠశాల పీఈటి రాజేశ్వరి పాల్గొ న్నారు. గెలుపు పొందిన టీం లకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం మాలతి కృతజ్ఞతలు తెలిపారు.



సాయిచంద్ మృతి తెలంగాణ ప్రజలకు తీరనిలోటు

- రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ - వనపర్తి

ప్రముఖ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ మరణం తెలంగాణ ప్రజలకు తీరనిలోటని రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సాయిచంద్ చిత్రపటానికి ఘన నివాళులర్పించి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తన మరణవార్త దిగ్భ్రాంతికి గురిచేసిందని మంత్రి అన్నారు. కవి, గాయకుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, పేదలకు మేలు జరగాలని తపించే ఎంతో భవిష్యత్ ఉన్న భావి నాయకుడిని తెలంగాణ కోల్పోయిందని మంత్రి చెప్పారు. పాలమూరు జిల్లా మీద ఎంతో అవగాహన ఉన్న యువ మేధావి అని, తమ్ముడిలా, కొడుకులా ఉద్యమంలో, గిడ్డంగుల శాఖ చైర్మన్గా ఎంతో అనుబంధం ఉన్నదన్నారు. మరణవార్త విని తట్టుకోలేకపోతున్నామని, తన ఆట, పాట విన్న తెలంగాణ నేడు షాక్లో ఉన్నదని విచారం వ్యక్తం చేశారు. సాయిచంద్ కుటుంబం మా కుటుంబమేనని, వారికి పార్టీ పరంగా, ప్రభుత్వపరంగా అన్నివిధాలా అండగా ఉంటామన్నారు. నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, మార్కెట్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్లు, పార్టీశ్రేణులు పాల్గొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన సాయిచంద్ చిత్రపటాలకు తెలంగాణ ఉద్యమకారులు, అభిమానులు, పార్టీశ్రేణులు ఘనంగా నివాళులర్పించారు.

ఆత్మకూర్ : యావత్ తెలంగాణ రాష్ట్రాన్ని ఆందోళనలకు గురిచేసిన రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్, గాయకుడు సాయిచంద్ మరణ వార్త అందర్నీ కలిచి వేసింది .ఆయన స్వ గ్రామం వనపర్తి జిల్లా అమరచింతల పట్టణ కేంద్రం. గురువారం ఉదయం మరణ వార్త వినగానే చాలామంది విలేఖరులు అమర్ చింత పట్టణంలోని ఆయన స్వగృహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తండ్రిగారైన వెంకటరాములు పరామర్శించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఒక గోదాం భూమి పూజ నిమిత్తం వచ్చినట్లు సందర్భంలో ఫోన్లో నాన్న మరల వచ్చి కలిసి మంచి ఇల్లు కట్టిస్తానని చెప్పినట్లు బోరున విలపించాడు. అయితే అంత్యక్రియలు మొదటగా అమర్చిత పట్టణంలో జరుగుతాయని అనుకున్నారు, కానీ హైదరాబాదులోనే నిర్వహిస్తారని తెలిసి వెంకత రాములు హైదరాబాద్ కు సమీప బంధువులతో వెళ్లారు. ఉద్యమ వీరుడు సాయిచంద్. ప్రముఖ ప్రజా ప్రతినిధులు, స్నేహితులు ,తెలిపారు. అమర చింత పట్టణంలో బీఆర్ఎస్ అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి తన పాటలతో ఊపిరి పోసినవాడని ఆయన అని కొనియాడారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. చిన్నప్పటినుండి పాటలు పాడే వాడు స్నేహితులు ,సాయి చంద్ స్నేహితులు తన చిన్నపుడు పదో తరగతి వరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల అమర చింత పట్టణంలో చదువుకున్నాడని అయితే చిన్నప్పటి నుంచి పాటలు స్వతంత్ర, గణతంత్ర దినోత్సవ పాడేవాడని పేర్కొన్నారు. సాయి చందు నాన్న కూడా మంచి గాయకుడు అని వెంకట్ రాములు కమ్యూనిస్టు పార్టీలో ఉంటూ ఆరుణోదయ కళాకారుడుగా మంచి గుర్తింపు పొందడనీ గ్రామాలలో తిరుగుతూ ప్రచారం నిమిత్తంలో పాటలు పాడే వారిని పేర్కొన్నారు. సాయిచంద్ ఎక్కువగా పాడే పాట. ఏమని పాడను.... ఈ పాట, అనే పాట చాలా ఇష్టంగా పాడే వారిని పేర్కొన్నారు .విద్యార్థి దశ నుండి పీడీఎస్యు పార్టీలో ఉంటూ అనేక కార్యక్రమాలలో పాటలు పాడేవారని పేర్కొన్నారు. అమరచింత పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర సాయిచంద్ చిత్రపటానికి ఆయన స్నేహితులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా సాయిచంద్ అమరహే అంటు నినాదాలు చేశారు.



వనపర్తిలో..



ఆత్మకూర్‌లో..

ఆత్మకూరులో..

పట్టణంలో గాంధీ చౌక్ నందు సాయిచంద్ చిత్రపటానికి వివిధ సామాజిక వర్గాల వారు, బీఆర్ఎస్ నాయకులు అతని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్ ,వైస్ చైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఇటిక్యాల: తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన పాట మాట ద్వారా జనాన్ని చైతన్యపరిచిన సాంస్కృతిక యోధుడు సాయిచంద్ మరణం తెలంగాణ సమాజానికి తీరనిలోటని ఇటిక్యాల ఎంపీపీ స్నేహాశ్రీధర్ రెడ్డి అన్నారు.

మండలంలోని ఎర్రవల్లి కూడలిలో సాయిచంద్ కు కన్నీటి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఎంపీపీ స్నేహా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సాయిచంద్ పద్నాలుగేళ్ళ వయస్సు నుండే సామాజికగీతాలు పాడారు. పాలమూరు కన్నీటిని గానం చేశాడు.సాగుయోగ్యమైన భూములుండి, కృష్ణా, తుంగభద్ర లాంటి రెండు జీవనదులుండి పాలమూరులో ఆకలిచావులు ఎందుకున్నాయని తన పాటలద్వారా పాలకులను ప్రశ్నించాడని స్నేహాశ్రీధర్ రెడ్డి అన్నారు. తెలంగాణ వెనుకబాటుకు కారణం వలసపాలనే అని గుర్తించాడు. స్వరాష్ట్రంకోసం తన స్వరాన్ని అంకిత మిచ్చాడు. ముప్పైమూడు జిల్లాల్లో అలుపెరుగని గానంచే శాడని ఆమె అన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత కూడా తెలంగాణ పునర్నిర్మాణంకోసం శక్తివంచన లేకుండా కృషిచేశారని స్నేహాశ్రీధర్ రెడ్డి అన్నారు.సాయిచంద్ చిన్నతనంలోనే కన్నుమూయడం బాధాకరమని ఎంపిపి స్నేహాశ్రీధర్ రెడ్డి అన్నారు. సాయిచంద్ బౌతకంగా మనకు దూరమైనా తన పాటల రూపంలో తెలంగాణ గడ్డపై సజీవ ంగా ఉంటాడని స్నేహాశ్రీధర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో అమరుల బంధు మిత్రులసంఘం రాష్ట్ర అధ్యక్షుడు కావలి మన్యం,షేక్ పల్లి సర్పంచ్ రవీంధర్ రెడ్డి, బీచుపల్లి సర్పంచ్ నర్సమ్మ సుధాకర్ రెడ్డి.జెఏసి నాయకుడు రాగన్న. బీఆర్ఎస్ నాయకులు జి . శ్రీధర్ రెడ్డి, కోటిరెడ్డి, డీ.రాములు, శంకర్ నాయుడు, తెలంగాణ విద్యార్థి విభాగం ఇటిక్యాల మండల అధ్యక్షుడు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

కళాకారుల ఘన నివాళి

కందనూలు : తెలంగాణ ప్రాంతం ఒక గొప్ప ఉద్యమగాయకుని కోల్పోయింది అని కందనూలు కళాసేవాసమితి 2, జ్ఞాన వికాస భారతి ఆధ్వ ర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో సాయిచందు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కందనూలు కళాసేవాసమితి అధ్యక్షులు నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. ఒక గొప్ప కళాకారుని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సీనియర్ కళాకారులు డి. రాములు, బాస వెంక టేశ్వర్లు, కేశవాచారి, ఆకారపు రామ్మోహన్, సుదర్శన్ చారి, రవి, జయమ్మ మరియు జ్ఞాన వికాస భారతి కార్యదర్శి సుధారాణి, ఉపాధ్యక్షురాలు ప్రగతి, వెంకట్రావమ్మ మొదలగువారు పాల్గొన్నారు.



ఇటిక్యాలలో..



కందనూలులో..

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్, కల్వకుర్తి
నాగర్‌కర్నూల్, జిల్లా
శుక్రవారం 30 జూన్ 2023

సర్వేనెంబర్ 22, 27 ఇంటి స్థలానికి పట్టాలు ఇవ్వాలి : సీఐటీయూ

నవతెలంగాణ పెంట్లవెల్లి

మండల కేంద్రంలో సర్వేనెంబర్ 22 మరియు 27 లో 14 ఎకరాల భూమి నీ ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వం 16 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసింది కానీ ఇప్పటివరకు ఇల్లు స్థలాలు లేనటువంటి ప్రజలకు పంచనేలేదు తక్షణమే ప్రభుత్వం ఈ భూమిని ఇంటి స్థలం లేనటువంటి వారికి పంచాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ ఒక్క ప్రకటన లో తెలిపారు ప్రభుత్వం న్నీ డిమాండ్ చేశారు. ఈ స్థలం పంచకపోతే ప్రజల చేత గుడిసెలు వేసుకుని ఇక్కడే జీవనం కొనసాగిస్తామని పట్టాలు ఇచ్చేంతవరకు పోరాడుతామన్నారు. ఈ పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఇళ్లస్థలాలు లేనటువంటి బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలుఅన్ని కులాల్లో ఉన్నటువంటి వారికి అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంటి స్థలం లేక ఇండ్లు లేనటువంటి ప్రజలు కిరాయి ఇంట్లో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారని చాలీచాలని వేతనాలతో జీవనం కొనసాగిస్తున్నారని ఆ వచ్చే వేతనంలో కూడా సగం వేతనం ఇంటి కిరాయికిసరిపోతుంది అని మరి కుటుంబం ఎలా బతకాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, స్థలాలు లేనటువంటి ప్రజలందరిని ఈ భూమి పైకి తీసుకొచ్చి ఆక్రమిస్తామని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు లబ్దిదారులు వరలక్ష్మి, ప్రమీల, శశిరేఖ, రాజు, సంధ్య, భాగ్యమ్మ పద్మ ,రామస్వామి, కృష్ణ, రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అంతయ్య ఆశయాలను కొనసాగిస్తాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు



నవ తెలంగాణ - కందనూలు

అంతయ్య ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. గురువారం సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో అంతయ్య 30వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల నిర్వహిస్తున్న అంతయ్య ను నక్సలైట్లు కాపు కాచి హత్య చేశారన్నారు. ప్రజా పోరాటాలు అచ్చంపేట ప్రాంతంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ ఉంటే ఓర్వలేని కాంగ్రెస్ వాళ్ళ నక్సలైట్లతో కుమ్మక్కై హత్య చేయించాలని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై పోరాడినప్పుడే అంతయ్యకు మనమిచ్చే ఘనమైన నివాళిని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అశోక్ ,కాశన్న, రామయ్య నరసింహ, శంకర్, సత్యనారాయణ, తదితరులు ఉన్నారు

సిలిండర్లు పేలి స్టోర్ రూమ్ దగ్ధం



నవతెలంగాణ- కోడేరు

మండల పరిధిలోని తీగలపల్లి గ్రామ సమీపంలోని మెగా కంపెనీలో గురువారం స్టోర్ రూమ్ లోని రెండు సిలిండర్లు పేలడంతో స్టోర్ రూమ్ పూర్తిగా దగ్ధమై అందులోని సామాన్లు పూర్తిగా కాలిపోయాయి. దీంతో సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని చెలరేగిన మంటలను ఆర్పి వేశారు. స్టోర్ రూమ్ లో ఎవరూ లేకపోవడంతో ప్రాణహాని తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన స్థలానికి సిఐ యాలాద్రి చేరుకుని పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఐలు శేఖర్ రెడ్డి, రాజు ఉన్నారు.

తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు



నవ తెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ ట్యాంక్ బండ్ సమీపంలోని భగవాన్ శ్రీ సత్య సాయి బాబా మందిరంలో ఆషాడ మాసం తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు వావిలాల రాజశేఖర్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాలలో గురువారం తొలి ఏకాదశి పర్వదినాన్ని భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఫోటో రైట్ అప్ 4 భ్రమరాంబ దేవాలయం ప్రాంగణంలో వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు.

ముస్లిం సోదరులకు భూమి బహుమానం



నవతెలంగాణ -ఉప్పునుంతల

మర్రిపల్లి, ఉప్పరిపల్లి గ్రామాల ముస్లిం సోదరులకు ఈద్గా నిర్మాణం కొరకు సత్తు భూపాల్ రావు. వారి అమ్మ,నాన్న సత్తు సుజనమ్మ, రఘుపతి రావు గార్ల జ్ఞాపకార్థం భూమిని బహుమానంగా ఇచ్చారు. ఈ సందర్భంగా వచ్చిన మొదటి బక్రీద్ పండుగను పుర్కరించుకుని ముస్లిమ్ సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేసి చైర్మన్, డైరెక్టర్ శ్రీ సత్తు భూపాల్ రావుని సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా వారి పుట్టినరోజు రోజే తొలిఏకాదశి, బక్రీద్ పండుగ రావడంతో అందరూ సంతోషంగా ఉందన్నారు.

ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం సురక్షితం

నవతెలంగాణ-కోడేరు

మండల కేంద్రంలో విలేజ్ బస్ ఆఫీసర్ మహమ్మద్ ఖాజా ప్రజల వద్దకు వెళ్లి ప్రయాణికులు పడుతున్న బాధలను చూసి వారికి ఏ సమయంలో బస్సు కావాలని అడిగి తెలుసుకున్నారు. విలేజ్ బస్సు ఆఫీసర్ మహమ్మద్ ఖాజా వివాహాది శుభకార్యాలకు అవసరమైన బస్సులు మరియు యాత్రలకు సంబంధించిన బస్సులు కూడా కొల్లాపూర్ డిపో నుండి బుక్ చేసుకోవచ్చని ప్రయాణికులకు తెలిపారు. ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించకుండా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయాలని, ఆర్టీసీ బస్సులోప్రయాణం చేయడం వల్ల సురక్షిత ప్రయాణం జరుగునని ప్రయాణికులకు అవగాహన కల్పించారు. స్కూల్ పిల్లలు మరియు ఉద్యోగస్తుల కోరిక మేరకు డిపో మేనేజర్ తో మాట్లాడి కోడేరుకు రెండో బస్సు వేయడం జరిగిందని తెలిపారు. వికలాంగులు ఎవరైనా ఉంటే వాళ్ళ ఆర్టీసీలో ప్రయాణం చేయుటకు మీ ఇంటికి వచ్చి వికలాంగుల బస్సు పాసులు ఇవ్వబడును అని, అలాగే కొత్తగా ప్రవేశపెట్టిన టీ 9 టికెట్ పల్లె వెలుగులో మహిళలకు 60 కిలోమీటర్ల మేరకు ప్రయాణించవచ్చు అని, సీనియర్ సిటిజన్ లు కూడా 60 ఏళ్ళ దాటిన వాళ్ళ దీనికి అర్హులు అని తెలిపారు.



ఘనంగా బక్రీద్

- ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు
- ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు నాయకులు







నవతెలంగాణ-అచ్చంపేట రూరల్

ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం, మైనార్టీల ప్రత్యేక ప్రార్ధనల అనంతరం వారిని ఆత్మీయ అలింగణం చేసుకుని ప్రతి ఒక్కరికి లిబక్రీద్ పర్వదినలి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు ముస్లింల అభ్యు న్నతి, అభివృద్ధి, సంక్షేమం కొరకు కేసీఆర్ అహ ర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. అల్లా దీవెన లతో అచ్చంపేట నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

తెలకపల్లి :మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాల్లో గురువారం బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. బక్రీద్ త్యాగానికి భక్తికి ప్రత్యేక గా ఈద్ ఉల్ జుహా సందర్భంగా ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం మత పెద్దలు బక్రీద్ పర్వదిన ప్రత్యేకతను వివరించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ అంటూ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, బంధువులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మజీద్ కమిటీ నాయకులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డు నగల ఈద్గా వద్ద ముస్లింలు ఈదుల్ అజహా ప్రత్యేక నమాద్ ను నిర్వహించారు.బక్రీద్ పండుగ ప్రాముఖ్యతను జామే నిజామియకు చెందిన ఆలిం మహమ్మద్ షాకీర్ సిద్దిఖీ, హ ఫీజ్ మహబూబ్ అలీలు వివరించారు. బక్రీద్ ముఖ్యతను ప్రవక్త ఇబ్రహీం అలైహి సలాం త్యాగనిరతికి ప్రతీక గా నిలుస్తుందని వివరించారు. కుర్బానీ స్తోమత కలిగిన ప్రతి ఒక్కరిపై ఖచ్చితంగా ఇవ్వాలనీ ఖురాన్ చెబుతుందన్నారు. ఏడు తులాల బంగారం 52 తులాల వెండి లేదా డబ్బు కలిగిన వారు ఖచ్చితంగా కుర్బానీ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అనంతరం హాఫీస్ మొహమ్మద్ అన్వర్ ఉల్ హఖ్ నక్ష్ బంది నిజామి ఈదుల్ అజహా నమాజ్ చదివించారు. అనంతరం ఖుద్బా ను జామా మస్జిద్ ఇమామ్ మొహమ్మద్ అబ్దుల్ హక్ నక్షబంది బోధించారు. అనంతరం వక్ఫ్ కాంప్లెక్స్ భవన నిర్మాణ కమిటీ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్ ముస్లింలకు పండగ శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి, మాజీ ఎంపీ మల్లు రవి, తదితరులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతూ పంపిన సందేశాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద అన్ని ఏర్పాట్లు ఘనంగా చేపట్టిన మున్సిపల్ అధికారులకు మున్సిపల్ చైర్ పర్సన్ కల్పన వైస్ చైర్మన్ బాబురావు ఇతర కౌన్సిలర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నమాజ్ అనంతరం ఈద్గా వద్ద ముస్లింలకు మున్సిపల్ చైర్ పర్సన్ కల్పన భాస్కర్ గౌడ్ తోపాటు బీఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు నాగం శేఖర్ రెడ్డి అర్జం రవి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

కల్వకుర్తి: కల్వకుర్తి పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో గురువారం బక్రీద్ పండుగ వేడుకలు ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణ సమీపంలోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉమ్మడిజిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పట్టణంలోని పలువురి నివాసాలకు వెళ్లి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లింలను ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, మాజీ సర్పంచ్లు ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, నాయకులు చింతల రమణారెడ్డి, సంజీవ్ యాదవ్, రామ్ రెడ్డి, చందు, వెంకటేష్ పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : ముస్లింలకు దిశా నిర్దేశం చేసేందుకు అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఒకరైన హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకొనే పండగ బక్రీద్ పండుగను గురువారం మండలంలో ని తిమ్మాజిపేట, గుమ్మకొండ, ఆవంచ గోరిట, తదితర గ్రామాలలో ముస్లిం ప్రజలు ఘనంగా బక్రీద్ పండుగను నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాలలో దూరంగా ఉన్న ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం ప్రజలకు మండల ప్రజా ప్రతినిధులు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.









సాయి చందు కు ఘన నివాళి

- గుండెపోటుతో సాయిచంద్ మృతి
- నివాళులర్పించిన సీఎం కేసీఆర్ మంత్రులు కేటీఆర్ హరీష్ రావు సింగిరెడ్డి
- అశృనయనాల మధ్య హైదరాబాద్లో అంత్యక్రియలు



నవతెలంగాణ -తెలకపల్లి

తెలంగాణ ఉద్యమకారుడు గాయకుడు వందల పాటలు పాడి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఊపిరి పోసినటువంటి కళాకారుడు సాయిచందు గుండెపోటుతో మరణించడం అత్యంత బాధాకరమని, అతని ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో బిఆర్ఎస్ మండల పార్టీ, మండల కళాకారుల బృందం ఆధ్వర్యంలో సాయి చందు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సత్యం ,గ్రామ ఉపసర్పంచ్ ఆర్ కృష్ణయ్య ,పిఎసిఎస్ వైస్ చైర్మన్ యాదయ్య ,వార్డ్ సభ్యులు రమేష్, సాయిరాం, మండల యూత్ అధ్యక్షులు జి పర్వతాలు, ఉపాధ్యక్షులు స్టాలిన్, పార్టీ సీనియర్ నాయకులు భాష,రాములు, చిన్న నరసింహ, బన్నె రాములు, స్వామి ,రాకేష్ ,చందు తెలకపల్లి మండల కళాకారుల బృందం రామచందర్,ఉదయ్, రాము పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్ : తెలంగాణ సమాజం ఒక గొప్ప గాయకున్ని, కళాకారున్ని కోల్పోయిందనీ, సాంస్కృతిక రంగంలో పాట ఉన్నన్ని రోజులు సాయిచంద్ పేరు శాశ్వతంగా నిలిచిపోతుందనీ అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యమ సమయంలో ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో ఆయన పాత్ర మరువలేనిదనీ, ఎప్పటికీ జనం గుండెల్లో ఉంటుంది. మంచి భవిష్యత్తు ఉన్న సాయిచంద్ చిన్న వయసులోనే గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని, సాయి చందు మృతి దళిత బహుజనులకు తీరని లోటు అని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు.

అచ్చంపేట రూరల్ : తన గళంతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించి, తెలంగాణ మలిదశ ఉద్యమంలో యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని తన పాట మాటతో చైతన్యవంతులను చేసి, రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన, ఆప్త మిత్రుడు సాయిచంద్ అకాల మరణం చాలా బాధాకరమని గౌరవ ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ గువ్వల బాలరాజు, రాష్ట్ర మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్క సుమన్ కొనియాడారు. నిన్న అర్ధరాత్రి గుండెపోటుతో కన్ను మూసిన సాయిచంద్ మృతదేహన్ని గురువారం నాడు రాష్ట్ర మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్, చెన్నూరు ఎమ్మెల్యే బాల్కసుమన్‌లతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు మాట్లాడుతూ సాయి చందు మరణం యావత్ తెలంగాణ రాష్ట్రానికి, కళాకారులకు ఎంతో తీరని లోటు, ఆ లోటును ఇక ఎవరు తీర్చలేరన్నారు. సాయి చందు ఆత్మకు ఆ భగవంతుడు శాంతిని చేకూర్చాలని, అయన ఆశయ సాధనకు కళాకారులు కృషి చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు కోరారు.

తాడూరు : తాడూరు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో మలిదశ ఉద్యమకారుడు జాతిని నీ జాగ్రత్తపరిచిన మహా సింగర్ సాయి చందు కు నివాళులర్పిస్తూ తాడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మాల మహానాడు ఎమ్మార్పీఎస్ ఉపాధ్యాయులు యువకులు సాయి చందు కు కన్నీటి వీడ్కోలు తెలిపారు తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో తన ఆటపాటల ద్వారా తెలంగాణ జాతినే జాగృతి పరిచిన మహా నాయకుడు గుర్తు చేసుకున్నారు. అతడు లేనిది లోటు తెలంగాణ తో పాటు నాగర్ కర్నూల్ జిల్లా చానా కోల్పోయిందని బాధ వ్యక్తం చేశారు కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు గడ్డం బంగారయ్య బిఆర్ఎస్ నాయకులు బాల వెంకటయ్య సత్తి రాజు వెంకటయ్యల నివాళులర్పించారు

కోడేరు : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర గాయకుడు సాయి చందు మృతికి పలువురు నాయకులు నివాళులర్పించారు. గాయకుడు సాయి చందు హఠాన్మరణం చెందడం చాలా బాధాకరమన్నారు. ఈ సందర్భంగా పలువురు సాయిచంద్ మృతికి నివాళులుగా కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటస్వామి, గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం, ఆది సోమనాథ్, యాపట్ల శేఖర్, హై స్కూల్ చైర్మన్ శేఖర్, బాలరాజు, వెంకటస్వామి, యాపచెట్టు లాలు తదితరులు పాల్గొన్నారు.

సాయిచంద్ జీవిత నేపథ్యం

వనపర్తి జిల్లా అమరచింతకు చెందిన నిరుపేద దళిత కుటుంబంలో 1984, సెప్టెంబర్ 20వ తేదీన జన్మించిన సాయిచంద్ 10వ తరగతి వరకు అమరచింతలో, ఆత్మకూరులో ఇంటర్, డిగ్రీ మరియు పిజి హైదరాబాదు(ఉస్మానియా యూనివర్శిటీ)లో అభ్యసించారు. 2011లో భార్య రజనీతో ప్రేమ వివాహం జరిగింది. సాయిచంద్ కు ఓ కొడుకు, కూతురు ఉన్నారు. ఆర్మీలో పనిచేసే అన్న క్రాంతి గతేడాది అనారోగ్యంతో మృతి చెందారు. తల్లి మణెమ్మ కూడా గతంలోనే విద్యుత్ షాక్ తో మృతి చెందింది. తండ్రి వెంకట్రాములు ప్రజా పంథాలో ఫుల్ టైం కార్యకర్త. దీంతో చిన్నప్పటినుంచి సాయిచంద్ కు దళితులు, పేదరికం, సామాజిక ఉద్యమాల పట్ల ప్రత్యక్ష అనుభవం ఉంది. దీంతో తెలంగాణ విద్యార్థి, ఉద్యమ నాయకుడిగా ముందుకు సాగారు. ఈ క్రమంలో 2009లో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అడుగులు వేశారు. తెలంగాణ అమరులను స్మరిస్తూ సాయిచంద్ పాడిన రాతి బొమ్మల్లోన కొలువైన శివుడా.. రక్త బంధం విలువ నీకు తెలియదురా అంటూ పాడిన పాట రాష్ట్ర సాధన ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లింది. నాటి ఉద్యమంలో సాయిచంద్ ఈ పాట ఊరూరా ఉద్యమానికి ఊపిరి పోసింది. ప్రతి సభలోను సాయిచంద్ ఈ పాటను పాడుతూ తెలంగాణ సాధనలో పలు ఉద్యమ సభల్లో పాల్గొన్నారు. ఇలా నాగర్ కర్నూల్ లోనూ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి మద్దతుగా టిఆర్ఎస్ గెలుపు కోసం పనిచేసిన సాయిచంద్ తన ఆటపాటలు మాటలతో సీఎం కేసీఆర్ దృష్టిలో పడ్డారు. గత ఐదారేళ్లుగా సీఎం కేసీఆర్ నిర్వహించే ప్రతి భారీ బహిరంగ సభలో సాయిచంద్ పాట తప్పనిసరిగా మారింది. ఉద్యమంతో పాటుగా రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, సీఎం కేసీఆర్ గొప్పదనాన్ని కీర్తిస్తూ రాసి, పాడిన పాటలు, మాటలు రాష్ట్రవ్యాప్తంగా సాయిచంద్ కు గుర్తింపు తీసుకొచ్చింది. రాష్ట్రంలోని బిఆర్ఎస్ నాయకులు సాయిచంద్ ను తమ కార్యక్రమాలకు పిలుచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సాయిచంద్ సేవలను గుర్తించిన సీఎం కేసీఆర్ గత ఏడాది డిసెంబర్‌లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ పదవిని కల్పించారు.

నవతెలంగాణ - కందనూలు

సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతున్న కోర్సు బిఏ(ఎల్) తెలుగు



నవతెలంగాణ - బిజినేపల్లి.

శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ ఆండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.విద్యారాణి. ప్రస్తుతం ఆంగ్ల మాధ్యమ కాలంలో సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతున్న కోర్సు బిఏ(ఎల్) తెలుగు అని, విద్యాసంస్థల్లో నాణ్యవంతమైన తెలుగును బోధించే సామర్థ్యం గల అభ్యర్థుల అవసరం ఉన్న కారణంగా బిఏ(ఎల్)తెలుగు మంచి భవిష్యత్తు ఉన్నదని ఈ కోర్సు ప్రత్యేకంగా బిజినపల్లి మండలం పాలెంలో గల శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ ఆండ్ సైన్స్ కళాశాలలోనే అందుబాటులో ఉందని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.విద్యారాణి బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023-2024 విద్యా సంవత్సరం నకు మా కళాశాలలో ఉన్న బీఎస్సీ -బిజడ్సీ ఎస్, బీఎస్సీ-ఎంపిసీఎస్ ఇంగ్లీష మీడియం,బిఏ(హెచ్ పిపి, హెచ్ఇపి,ఇపిపి,ఇపిపిసిఏ) మరియు బిఏ(ఎల్) తెలుగు కోర్సులలో అడ్మిషన్స్ బాగా జరుగుతున్నాయని వివరించారు. ఇంకా మిగిలిన సీట్ల భర్తీకి దోస్త్ మూడవ విడతలో విద్యార్థులు చేరవచ్చు అని అన్నారు.న్యాక్ బిం గ్రేడ్ (2.74 పాయింట్స్) సాధించిన కళాశాల త్వరలో స్వయం ప్రతిపత్తి (అటానమస్) హెూదా సాధించ బోతుందని ధీమా వ్యక్తం చేశారు.ఇలా అంచలంచలుగా ఎదుగుతున్న కళాశాలకు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల సహకారం కావాలన్నారు. కావునా ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దోస్త్ మూడవ విడతలో పాలెం డిగ్రీ కళాశాలలో చేరగలరని కోరారు. ప్రస్తుతం చేరుతున్న విద్యార్థుల సంఖ్యను బట్టి కళాశాలలో ఉన్న కోర్సుల తో పాటు ఇంకా కొత్త కోర్సులను ఉన్నత విద్యా కళాశాల కమిషనర్ ఇచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు.మా కళాశాలను స్థాపించి 60 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో కళాశాల అల్యూని, పాలెం పూర్వ విద్యార్థులు, పాలెం గ్రామ పెద్దల సహకారంతో కళాశాల వజ్రోత్సవాలు త్వరలో జరుపబోతున్నామని తెలిపారు.

ప్రజల కోసం ఏ త్యాగానికైనా సిద్ధం

- మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి



కందనూలు : కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ఎవరు పార్టీలో చేరిన స్వాగతిస్తానని గ్రూపు రాజకీయాలు చేస్తూ పార్టీని చీల్చేందుకు కుట్రలు చేసే బెదిరేది లేదని కాంగ్రెస్ పార్టీ నేత మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి అన్నారు గురువారం జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల కోసం తాను ఏ త్యాగం చేసేందుకైనా సిద్ధమేనని అన్నారు . అవినీతిపరులను అక్రమాలకు పాల్పడే వారిపై కేసులు తప్పవని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటి నుండి పార్టీ అభివృద్ధి కోసం పని చేయడంతో పాటు జరిగిన అన్ని ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు తన వంతు కృషి చేయడం జరిగిందని అనేక విజయాలు కూడా సాధించడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రయత్నిస్తున్న ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ఇటీవల కొద్ది రోజుల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు ఫోన్ ద్వారా తనకు అండగా నిలవాలని టికెట్ తనకే వస్తుందని అధిష్టానం హామీ ఇచ్చిందని చిచ్చు పెడుతున్నారని ప్రజల కోసం అవినీతిపరుల అంతు తేల్చేందుకు రాబోయే శాసనసభ ఎన్నికల్లో తనకు మద్దతు పలకలని తన విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నికల సందర్భంలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంలో తన మద్దతు దారులతో ఆయనకు మద్దతు ప్రకటించినట్లు తెలిపారు గతంలో అధికార పార్టీలో చేరిన ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించేందుకు కృషి చేశారని అయినప్పటికీ పార్టీలోకి వస్తే తాను స్వాగతిస్తానని అన్నారు. ఎమ్మెల్సీగా ఆయన నాలుగున్నర సంవత్సరాలు కొనసాగే అవకాశం ఉందని ఈ పర్యాయం తనకు ఎమ్మెల్యే ఎన్నికలలో సహకారం అందించాలని ఆ తదుపరి వచ్చే శాసనసభ ఎన్నికలలో వారి కుమారుడికి అండగా నిలుస్తానని తెలపడం జరిగిందని అన్నారు . పార్టీ అధిష్టానం కూడా సర్వే ప్రకారం టికెట్లను కేటాయిస్తామని పేర్కొనడం జరిగిందని అన్నారు ఉమ్మడి పాలమూరు జిల్లాలో సర్వనాశనం చేసే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న రాయలసీమ మరియు సంగమేశ్వర ఎత్తిపోతల పథకం పనులను ఎందుకు అడ్డుకోవడం లేదని ఈ ప్రాజెక్టులు పూర్తయితే జిల్లా నాశనం తప్పదు అన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలని కాగ్ నివేదిక తప్పు పట్టడం జరిగిందని అన్నారు. తాను స్వార్థం కోసం రాజకీయాలలోకి రాలేదని ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి కూడా పార్టీలో చేరే సందర్భంలో అధికార బీఆర్ఎస్ పార్టీ నుండి ఎంతమందిని తీసుకు వస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి మండల పార్టీ అధ్యక్షుడు కోటయ్య మున్సిపాలిటీ అధ్యక్షులు పాండు నాయకులు మల్లయ్య గౌడ్ వాల్యా నాయక్ వెంకట్ రాములు లక్ష్మయ్య భీముడు సత్యం భీముడు తదితరులు పాల్గొన్నారు



అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గ్రూప్ -4 పరీక్షకు అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జూలై -1న ఉదయం 8 గంటల నుంచి 9-45 వరకు, మధ్యాహ్నం 1 గంట నుంచి 2-15 గంటల వరకు పరీక్షా సెంటర్ లోనికి అనుమతి. జూలై -1న ఉదయం 10 గంటల నుంచి 12-30 గంటల వరకు , మధ్యాహ్నం 2-30 నుంచి 5 గంటల వరకు నిర్వహించు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -4 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సకాలంలో పరీక్షా సెంటర్లకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 9-45 వరకు, మధ్యాహ్నం 1 గంట నుంచి 2-15 గంటల వరకు పరీక్షా సెంటర్ లోనికి అనుమతి ఉంటుందని, సమయం దాటిన తర్వాత ఎట్టి పరిస్థితిలో అనుమతి ఉండదని, అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి పరీక్షా సమయానికి ముందస్తుగా వచ్చి ప్రశాంతంగా పరీక్ష రాయాలని, అభ్యర్థులు తమ వెంట ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకొని రావద్దని, ఒరిజినల్ హాల్ టికెట్ తో పాటు ఒరిజినల్ వ్యాలిడిటి ఫొటో ఐ.డీ. గుర్తింపు కార్డ్ తీసుకొని రావాలని సూచించారు. జిల్లాలో 49 పరీక్షా కేంద్రాలలో 14వేల 920 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి వెళ్ళే సమయంలో క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపనున్నందున అభ్యర్థులు ఆభరణాలు,షూస్ వేసుకోరాదని, ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ ఫోన్ లు వెంట తీసుకొని రావద్దని అభ్యర్థులకు తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్ పై ఫోటో, సంతకం చెక్ చేసుకోవాలని, హాల్ టికెట్ పై ఫోటో సరిగ్గా లేని పక్షంలో గెజిటెడ్ అధికారి ధృవీకరించిన 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తీసుకొని రావాలని, లేనిపక్షంలో పరీక్షకు హజరు కాలేరని జిల్లా కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు ఓ.ఎం.ఆర్. షీట్ పై సూచనలు చదవాలని, హాల్ టికెట్ నెంబర్, ప్రశ్నా పత్రం నెంబర్ సరిగ్గా నమోదు చేయాలని, ప్రశ్న పత్రంలో 150 ప్రశ్నలను సరి చూసుకోవాలని, 150 ప్రశ్నలు లేకపోతే వెంటనే ఇన్విజిలేటర్ కు సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షా హాల్‌లో ప్రతి అరగంటకు ఒకసారి బెల్ మోగుతుందని,చివరి 5 నిమిషాలను సూచిస్తూ వార్నింగ్ బెల్ మోగుతుందని, దీనికి అనుగుణంగా అభ్యర్థులు పరీక్ష రాయాలని తెలిపారు. ఓఎంఆర్ షీట్‌పై వైటనర్, ఎరెజర్, వివిధ రకాల ట్యాంపరింగ్ కు పాల్పడితే ఆ ఓఎంఆర్ షీట్ చెల్లదని, పరిక్షా కేంద్రాల్లో ఇతరులతో మాట్లాడటం, ఇతరులను డిస్ట్రబ్ చేయకూడదని, పరీక్ష ముగిసిన తరువాత అభ్యర్థులు ఓఎంఆర్ షీట్ అప్పజెప్పిన తర్వాత ఎడమచేతి బొటనవేలు ఇవ్వాలని తెలిపారు.

పాగుంట లక్ష్మీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న సీనియర్ సివిల్ జడ్జీ జీ. కవితదేవి



ధరూర్ : తొలి ఏకాదశి సందర్భంగా గురువారం పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని గద్వాల్ ప్రిన్సిపాల్ , సీనియర్ సివిల్ జడ్జ్ జీ కవిత దేవి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. కేటీదొడ్డి మండల ఎస్సై వెంక టేశ్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నేడు హరితహారంపై సమావేశం

ఊట్కూర్ : హరితహారం 9 వ విడత కార్యక్రమంపై మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ అధ్యక్షతన సమావేశం ఉంటుందని ఎంపీడీవో కాళప్ప గురువారం ఒక ప్రకటనలో తెలిపారు .ఈ సమావేశానికి జెడ్పీటీసీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, మేట్‌లు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఆకస్మికంగా చెక్‌పోస్ట్ తనిఖీ

నారాయణపేట టౌన్ : ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు .. గురువారం అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట దగ్గర ఏర్పాటు చేసిన చెక్పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బక్రీద్ పండుగ సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలోని గోవుల అక్రమ రవాణాను నియంత్రించడానికి, గోవులను వధశాలలకు తీసుకెళ్లకుండా మూడు చెక్పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా చెక్ పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలన్నారు. వాహనాలను తనిఖీ చేస్తూ పశువులు తీసుకువెళ్లే వాహనాలను తనిఖీ చేయాలని అడిషనల్ ఎస్పీ సూచించారు.



ముస్లింల అభివృద్ధికి పెద్దపీట : ఎమ్మెల్యే

- ఘనంగా బక్రీద్ పండుగ
- బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ముస్లింల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం బక్రీద్ పండుగ సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రం లోని ఈద్గాలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాగ్యం ,సహనం, బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు. దైవం ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ.. ఈ పండు గ జరుపుకుంటారు. భక్తి భావానికి, విశ్వాసానికి, కరుణ , ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఓ మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ నిర్వహించుకునే పర్వదినం బక్రీద్ ఈ పండుగ జీవిత సత్యాలను తెలియజేస్తుందన్నారు. మనిషి తన జీవన గమనంలో ఎన్నో పరీక్షలు ఎదుకోవాల్సి ఉంటుందని, వాటిని తట్టుకుంటూ సత్యం కోసం సిద్ధంగా నిలబడి అందుకోసం అవసరమైతే త్యాగాన్ని సిద్ధపడితేనే సత్ఫలితాలు అందుతాయని బక్రీద్ పర్వదినం నేపథ్యం ద్వారా తెలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరులకు తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం షాదీ ముబారక్, మైనార్టీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి మైనార్టీ సోదరులు కూడా అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. ఉన్నత చదువులు వారికోసం ప్రభుత్వం రూ.20 లక్ష చేసి ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా గద్వాల నియోజకవర్గంలో పేద మైనార్టీ సోదరుల శుభకార్యాలు పెళ్లిళ్ల చేసుకోవడానికి షాదీఖాన భవనం నిర్మాణం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గద్వాల జిల్లా రైతాంగం, ప్రజలందరూ ఎప్పు డూ సుఖ సంతోషాలతో ఆయురా రోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని మన స్ఫూర్తిగా అల్లాని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్ కేశవ్ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, జెడ్పీటీసీ రాజశే ఖర్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాజీద్, కౌన్సి లర్ మురళి, గద్వాల టౌన్ అధ్యక్షుడు గోవి ందు, ప్రధాన కార్యదర్శి సాయి శ్యామ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ధర్మ నాయుడు, బీఆర్ఎస్ నాయకులు భగీరథ వంశీ, సీతారాములు, బద్రి, కృష్ణ , వీరేష్, నాయకులు , కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : మండలంలో బక్రీద్ పండుగను ముస్లింలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత గురువులు బక్రీద్ ప్రాముఖ్యత ఇబ్రహీం అలైహి సలాం త్యాగంపై వివరించారు. అనంతరం ప్రత్యేక దువ పటించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అల్లాను వేడుకున్నారు . ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం చూపిన మార్గాన్ని పాటించాలని సూచించారు. అనంతరం ఒకరికీ ఒకరూ శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు.

మరికల్ : మండల కేంద్రంలో గురువారం ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈద్గా ఆవరణలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరికొకరు ఆలింగనం చేసుకొని హిందూ ముస్లింలు, బాయ్ బాయ్ అంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మండలంలోని కాంగ్రెస్, బీఆర్ఎస్ వివిధ పార్టీ నాయకులు, తీలేర్, పెద్ద చింతకుంట, వెంకటాపూర్, రాకొండ, ఇబ్రహీంపట్నం, ఎలిగండ్ల, పసుపుల, కన్మనూర్, ఎగ్లెస్పూర్, మండలంలోని వివిధ గ్రామాల్లో ముస్లిం సోదరులకు మండలంలోని సర్పంచులు ,ఉపసర్పంచ్లు, ఎంపీటీసీలు, వైఎస్ ఎంపీపీలు, వార్డ్ మెంబర్లు, వ్యాపారవేత్తలు తదితరులు బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింసోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.


గద్వాల్‌లో..


మరికల్‌లో..


ఊట్కూర్‌లో..

సాయిచంద్‌కు నడిగడ్డతో విడదీయరాని అనుబంధం

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి
- సాయిచంద్‌కు ఘన నివాళి

జోగులాంబ గద్వాల : తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, ప్రముఖ గాయకుడు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ బుధవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందగా గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో సాయి చంద్ సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. ఆయన మన మధ్య భౌతికంగా లేకపోయినా మన మనస్సుల్లో పాటల రూపంలో చిరస్థాయిగా జీవించి ఉంటారని అన్నారు. నడిగడ్డతో గాయకుడు సాయి చంద్ కు విడదీయరాని అనుబంధం ఉందని గుర్తుచేశారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించి ఆయన ఆత్మ శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్ కేశవ్ , ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ , , జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ్ ఎంపీపీ విజయ్, జెడ్పీటీసీ రాజశేఖర్, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, గద్వాల, గట్టు మండలం యూత్ అధ్యక్షులు వేణు, సంతోష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గాయకుడికి ఘన నివాళి..

ప్రముఖ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ మృతి చెందడం పట్ల గురువారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద సాయిచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఒకగొప్ప కళాకారుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సాయిచంద్ ఒక గాయకు డిగా, ఉద్యమకారుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణకు జరిగిన అన్యాయాలపై తన పాటల ద్వారా గొప్ప వాక్చాతుర్యంతో వేలాది ప్రజలను చైతన్య పరచిన గొప్ప నాయకుడు అని అన్నారు. సాయిచంద్ తన రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రంలో గిడ్డంగుల సంస్థకు చైర్మన్ కావడం గొప్ప విషయమన్నారు. అంతేగాకుండా బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు, ఆలోచన విధానాలను ప్రజల గుండెల్లో నిలిచిపోయేవిధంగా తన ఆటపాటల ద్వారా లక్షలాది ప్రజలను చైతన్య పరచిన గొప్ప మేధావి అని అన్నారు. రాజకీయ జీవితంలో ఎదిగే కొద్దీ ఒదిగి ఉంటూ అంచెలంచెలుగా ఎదగడం ఎందరికో ఆదర్శం అని అన్నారు. కార్యక్రమంలో మధుసూదన్ బాబు, రేలారే ప్రసాద్, రాజు, బొప్పల శ్రీనివాసులు, అంజి ముదిరాజ్, టీజీ రాజు, సురేష్ గౌడ్, కళాకారుడు తిరుమలేశు , టీచర్ కరుణాకర్, , లక్ష్మీ నారాయణ, దానియల్ పాల్గొన్నారు.



గద్వాల్‌లో..

సాయి చంచ్ పాట సజీవం : ప్రజానాట్యమండలి

తెలంగాణలో కళాకారునిగా ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న సామాజిక ఉద్యమ గాయకుడు, ప్రముఖ కళాకారులు సాయి చందు హఠాన్మరణం దిగ్భ్రాంతి కలిగించిందని ప్రజానాట్యమండలి జోగులాంబ గద్వాల జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు అలీ అక్బర్, కార్యదర్శి ఆశన్న గురువారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. భౌతికంగా లేకపోయినా ఆయన పాడిన పాటలు సజీవంగానే ఉంటాయని తెలిపారు. కవులు, కళాకారులు సమాజ చైతన్యం కోసం పనిచేస్తారని అన్నారు. అదే వరవడిలోనే ప్రజా కళాకారుడు, రాష్ట్ర గిడ్డం గుల శాఖ చైర్మన్ సాయిచందు చేసిన కృషి అభినంద నీయమన్నారు. వామపక్ష భావాలతో వర్గ పోరాటాల వైపు అడుగులు వేసి అనతి కాలంలో ప్రముఖ గాయకునిగా ఎదిగి రాజకీయ రంగంలో స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

సాయిచంద్‌కు ఘన నివాళి

మరికల్ : మండలకేంద్రంలో ఇందిరాగాంధీ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచందు మృతి పట్ల సర్పంచ్ కె గోవ ర్ధన్, వైస్ ఎంపీపీ రవికుమార్, బీఆర్ఎస్ నాయకులు సంతాపం తెలిపారు. ఆయన మరణం తెలంగాణ సమాజానికి తీరుని లోటు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని సాయి చందు కుటు ంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎంపీ టీసీ సుజాత శ్రీనివాసులు, సీమ గోపాల్, బీ ఆర్ఎస్ యూ త్ అధ్యక్షులు రాజేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లంబ డి తిరుపతయ్య , పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్ , కృష్ణాగౌడ్డి, రామస్వామి, సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలతో పాటు ప్రజలు ఈ సందర్భంగా పాల్గొన్నారు.


మరికల్‌లో..


గద్వాల్‌లో..


గద్వాల్‌లో..

స్వామివారికి ప్రత్యేక పూజలు



మల్దకల్ : స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారిని గురువారం గద్వాల డీఎస్పీ రంగస్వామి ఆయన గురువు రిటైర్డ్ ఎస్పీ మాధవరెడ్డితో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం వారిని అరవిందరావు స్వామివారి శేష వస్త్రంతో చరిత్ర పుస్తకం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, మల్దకల్ ఎస్ఐ శేఖర్, ఏఎస్ఐఈశ్వరయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

దౌర్జన్యంగా ప్లాటు ఆక్రమణ

మల్దకల్ : మండలంలోని తాటికుంట గ్రామానికి చెందిన నాగలక్ష్మమ్మ భర్త ఈశ్వరయ్యకు చెందిన ఇంటి స్థలంలో ఇదే గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డి అనే వ్యక్తి ఇంటి స్థలం ఆక్రమించి బండలు పాతుతున్నట్లు బాధిత కుటుంబసభ్యులు ఆరోపించారు. నాగలక్ష్మమ్మకు చెందిన ఇంటి నెంబర్ 1- 62లో 30-18,1-63లో42-32 గల స్థలాలలో రామచంద్రారెడ్డి అనే వ్యక్తి భాస్కర్‌కు విక్రయించినట్లు పది సంవత్సరాల క్రితం సాదా కాగితంపై అమ్మినట్లు సాదా కాగితం సృష్టించి స్థలాన్ని విక్రయించి దౌర్జన్యంగా బండలు పాతుతున్నట్టు తెలిపారు. గతఆరు నెలల క్రితం మల్దకల్ ఎస్సై శేఖర్ ఆధ్వర్యంలో ఇట్టి వివాదాస్పద స్థలం పంచనామా చేసి నాగలక్ష్మిదేనని నిర్ధారించి రామచంద్రారెడ్డికి ఎస్ఐ హెచ్చరించినట్లు, అయినా ఆరు నెలల తర్వాత ఎస్సై బదిలీ కావడంతో రామచంద్రారెడ్డి తిరిగి తన కుటీల బుద్ధిని బయట పెట్టి ఆట్టి స్థలాన్ని ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు.



